TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com

ADAAB CYBERABAD

ఎడిటర్: బిల్లాల్‌పూర్ శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 07 | మంగళవారం , జులై 21, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 07 | 21-07-2026 (TUESDAY) | PAGES: 4 | RS : 5/-

## దేవాదాయ శాఖలో పూర్తిస్థాయి
# డిజిటలీకరణే లక్ష్యం



హైదరాబాద్, జులై 20: దేవాదాయ శాఖ పరిధిలోని పరిపాలనను పూర్తిస్థాయిలో డిజిటలీకరణే ప్రభుత్వ లక్ష్యమని ఆ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్‌లో తెలంగాణ ధార్మిక సంస్థలు, దేవాలయాల చట్టం - 2025 డ్రాఫ్ట్‌పై ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దేవాదా య శాఖలో డిజిటల్ సంస్కరణలకు దిశానిర్దేశం చేశారు. ఔా×మీా వ్యవస్థకు మరిన్ని మెరుగులు దిద్దాలని ఉన్నతాధికారు లను ఆదేశించారు. భక్తులకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. పై అధికారుల ప్రజెంటేషన్‌కు మంత్రి కీలక సూచనలు చేశారు.క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని ఉన్నతాధికారు లను ఆదేశించారు. యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు డ్రాఫ్ట్ రూల్స్‌పై సుదీర్ఘంగా సమీక్షించారు. ట్రస్ట్ బోర్డు పనితీరు పారదర్శకంగా ఉండేలా నియమావళి రూపొందించాలని సూచించారు. దేవస్థానాల పరిపాలనను మరింత బలోపేతం చేయాలని అధికారులకు వివరించారు. యాదగి రిగుట్ట - వేములవాడ దేవాలయాల్లోని సిబ్బంది పరస్పర బదిలీలపై మంత్రి సురేఖకు ఈ సందర్భంగా ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమంతోపాటు వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని

# ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉంది రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి

- ఎల్‌నినో ప్రభావంపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వం
- తెలంగాణ రాష్ట్రంలోనే ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందన్న మంత్రి ఉత్తమ్ కుమార్
- తక్కువనీరు అవసరమయ్యే పంటలు సాగు చేసుకోవాలని రైతులకు సూచన



హైదరాబాద్ :రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా వర్షాభావ పరిస్థితులు, ఎల్‌నినోను ఎదుర్కోవాల్సిన చర్యలపై నల్గొండ కలెక్టరేట్‌లో సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలకు చెందిన అధికారులతో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌లు సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం ఎక్కువగా ఉందని వివరించారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి : రైతులు వరి పంట వేస్తే ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంపై అన్నదాతలకు అవగాహన కల్పించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీళ్లు లేవని వర్షాలు కూడా తక్కువేనని మంత్రులు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు అన్నదాతలు మొగ్గు చూపాలని సూచించారు. తక్కువ నీరు అవసరమయ్యే అరుతడి పంటలు వేసుకోవాలని దీనిపై రైతులకు దిశానిర్దేశం చేయాలని అధికారులకు సూచించారు. ఎల్‌నినో పరిస్థితులకు తగ్గట్టుగా ఉమ్మడి నల్గొండ జిల్లా సిద్ధం కావాలన్నారు."ఇప్పుడున్న పరిస్థితుల్లో వరి పండించేందుకు తగినంత నీళ్లు లేవు. భవిష్యత్?లో వర్షాలు పడతాయనే నమ్మి రైతులు వరి పంట వేసినట్లయితే ఇబ్బందులు ఎదరయ్యే అవకాశం ఉంది. ఇవాళ్టి వరకు ఉన్న పరిస్థితుల ప్రకారం, పద్ద వర్షాలు, రిజర్వాయర్లలో నీటి మట్టాలు? పరిశీలించినట్లయితే వరి పండించడం చాలా కష్టసాధ్యమనే విషయాన్ని మూడు జిల్లాలకు చెందిన అధికారులు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి. దీని తీవ్రతను రైతులకు వివరించాలి"- ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రిఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ ప్రణాళికలు : ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇటీవల జరిగిన కేబినెట్ భేటీ ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రులతో సమీక్షించారు. ఎల్?నినో ప్రభావంపై కేంద్రానికి నివేదిక ఇవ్వాలని కూడా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్?జాజు ఇటీవల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తీసుకోవాల్సిన చర్యలపై ఆయన అధికారులకు ఇప్పటికే దిశానిర్దేశం చేశారు.

## పామాయిల్ ధర పెంపునకు మా
# ప్రభుత్వం కృషి చేస్తోంది



ఖమ్మం జిల్లా, జులై 20 : పామాయిల్ ధర పెంపునకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయంపై ఆధారపడిన జిల్లా అని పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సి ఉందని.. వివిధ కారణాలతో సీఎం రాలేకపోయారని చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం రేవంత్‌రెడ్డి తన శుభాకాంక్షలు తెలిపారని అన్నారు.అంజనాపురంలో ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించిన గోద్రెజ్ సంస్థకు భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి విశేషంగా కృషిచేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి అభినందనలు చెప్పారు. ఖమ్మం జిల్లా రైతన్నలు అన్ని రకాల పంటలు సాగు చేస్తారని వెల్లడించారు. వచ్చిందని మ త్రి తుమ్మల స్వయంగా తనతో చెప్పారని అన్నారు. చివరకు ప్రకృతి విపత్తులను కూడా ఈ పంట తట్టుకొని నిలబడుతుందని చెప్పుకొచ్చారు.

## గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ
# ప్రారంభం.



ఖమ్మం జిల్లా: కొనిజర్ల మండలం అంజనాపురంలో నిర్మించిన గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ కంపెనీ ఆయిల్ పామ్ కాంప్లెక్స్ నిర్మించడం సంతోషంగా ఉందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ కాంప్లెక్స్‌లో అత్యాధునిక సీడ్ గార్డెన్ ఏర్పాటు చేశారని తెలిపారు. గోద్రెజ్ కంపెనీకి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని, రైతులకు అన్ని విధాలా అందుబాటులో ఉండేలా కంపెనీ సేవలందించాలని ఆకాంక్షించారు.ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ ముందు ఉందని మంత్రి తుమ్మల తెలిపారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు కృషి జరుగుతోందని చెప్పారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ పంట సాగుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఆయిల్ పామ్‌తో ఎలాంటి నష్టం ఉండదన్నారు. ఆయిల్ పామ్ కింద ఇప్పటికే మూడు ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తయిందని, మరో ఆరు ఫ్యాక్టరీల నిర్మాణం జరుగుతోందని వెల్లడించారు. తెలంగాణ భూములు ఆయిల్ పామ్ సాగుకు అనుకూలమని మంత్రి పేర్కొన్నారు.

# విద్యార్థులపై లాఠీచార్జీని ఖండిస్తున్నా



హైదరాబాద్ : జంతర్ మంతర్ నుంచి 'ఛలో పార్లమెంట్'కు బయల్దేరిన విద్యార్థులపై, నిరసనకారులపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జి చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. శాంతియుతంగా నిరస˘న ప్రదర్శన చేస్తున్న వారిపై దాడి అప్రజా స్వామికమని కేటీర్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. నిరసనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్ ప్రయోగించడంపై మండి పడిన కేటీఆర్.. ప్రశ్నలకు ఇలా సమాధానం చెప్పలేరని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. 'ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలిపిన వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం అప్రజాస్వామికం. ఇది చాలా సిగ్గుచేటు. ప్రశ్నలకు లాఠీలు, టియర్ గ్యాస్‌లతో సమాధానం చెప్పలేరు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కును ప్రసాదించింది. ఆ హక్కును మా నుంచి మీరు లాక్కోలేరు. ఈ ఘటనను నేను తీవ్రంగా ఖండిస్తున్నా. ధిక్కార స్వరం వినిపించేవాళ్లపై దాడి చేయించడం కేంద్ర ప్రభుత్వం ఇకనైనా మానుకోవాలి. జవాబుదారీతనం కోసం పోరాడుతున్న ప్రతి విద్యార్థికి, ప్రతి పౌరుడికి సానుభూతి తెలుపుతున్నా. జాగ్రత్తగా ఉండండి' అని కేటీఆర్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## రూ.10వేలు చెల్లించి ఇందిరమ్మ ఇళ్లకు
# దరఖాస్తు చేసుకోవాలి

హైదరాబాద్, జులై 20 : క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం రేపటి నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. మీ సేవ, వాట్సాప్, వెబ్‌సైట్‌లో వీటికోసం దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. రూ.10వేల టోకెన్ చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. డ్రా పద్ధతిలో లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. డ్రాలో ఇల్లు రానివారి డబ్బులు వెంటనే చెల్లిస్తామని వెల్లడించారు. ఆయా ఫ్లాట్లు పదేళ్ల పాటు అమ్మరాదని.. అద్దెకు ఇవ్వరాదని షరతును విధిస్తామని అన్నారు. కుటుంబంలో ఒకరికి ఇళ్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.వారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తాం.క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేనివారికి తొలివిడతలో ప్రాధాన్యం కల్పిస్తామని మంత్రి చెప్పుకొచ్చారు. లబ్ధిదారుల పేరిట స్థలం రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. స్థలంతో పాటు రూ.5లక్షల సబ్సిడీ అందజేస్తామని పేర్కొన్నారు. (సోమవారం) ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వాట్సాప్ దరఖాస్తులు, ఇళ్ల బ్రోచర్‌లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడారు.రూ. 5లక్షల సహాయం అందజేస్తాం..వారికి స్థలం ఇవ్వడంతో పాటు



రూ.5లక్షల సహాయం అందజేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. పదేళ్ల వరకు ఇళ్లు అమ్ముకునే అవకాశం లేదని చెప్పుకొచ్చారు. జఖ=జులో మొదటి దశలో 16నియోజకవర్గాల్లో ఇస్తున్నామని.. త్వరలోనే మిగిలిన నియోజకవర్గాల్లో కూడా ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఆయా పార్టీలు, రాజకీయాలకు సంబంధం లేకుండా ఇళ్లను కేటాయిస్తామని పేర్కొన్నారు.ఇంటి స్థలంలేని పేదలకు కూడా వీటిని అందజేయాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి వివరించారు. లాభం, స్వార్థం లేకుండా పేదలకు ఇళ్లు నిర్మించి అందజేస్తున్నామని పేర్కొన్నారు.

## సీజేపీ లాఠీ-చార్జ్ ఘటనపై
# రాహుల్ గాంధీ ఫైర్



న్యూ ఢిల్లీ :నీట్ లీకేజీలకు వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆధ్వర్యంలో జరుగుతున్న ఆందోళనల విషయంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దేశ చరిత్రలో యువతకు అత్యంత వ్యతిరేకిగా వ్యవహరిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ అని ఆయన ఆరోపించారు. సోమవా రం పార్లమెంట్ సీజేపీ కార్యకర్తలు, విద్యార్థు లను పోలీసులు అడ్డుకుని లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగించిన ఘటన నేపథ్యంలో రాహుల్ ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## ఆ బాలిక జీవితాంతం వీల్ చైర్ మీద
# ఎలా బతుకుతుంది



ఖమ్మం: ఖమ్మంలో బాలిక మీద అఘాయిత్యం జరిగితే ఆరోజు కూడా బీఆర్ఎస్ పార్టీ స్పందించే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాలేదని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. సోమవారం బాన్సువాడ మాతా శిశు దవాఖానలో చికిత్స వికటించి, నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బాలింతలను హరీశ్‌రావు పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఖమ్మం ఘటనలో మేము రాగానే సీతక్క, తుమ్మల వచ్చి హడావిడి చేశారు.బాధిత బాలిక కూడా ఇంకా దవాఖానలో ఉండటంతో తనని కూడా పరామర్శించామన్నారు. ఆ అమ్మాయి పరిస్థితి బాగా లేదు.. తాను ఇంక నిలబడటం కష్టమే అని డాక్టర్లు చెబుతున్నారు. 8వ తరగతి చదువుతున్న బాలిక జీవితాంతం వీల్ చైర్ మీద ఎలా బతకాలి? ఆ అమ్మాయికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, వారి కుటుంబాన్ని ప్రభు ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# సూరారం సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే బాలరాజు

**– ఘన సన్మానం**



**హైదరాబాద్, జూలై 20:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సూరారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన కే బాలరాజును పలువురు ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గాజుల రామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి నల్ల జై శంకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పులి బలరాం, శ్రీరాములు, మాధవులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సీఐగా పనిచేసిన సమయంలో, ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో బాలరాజు ప్రజలకు అండగా నిలిచి శాంతి భద్రతలను సమర్థవంతంగా పరిరక్షించారని కొనియాడారు. ప్రజల సమస్యలను ఓర్పుతో విని నిష్పాక్షికంగా పరిష్కరించే అధికారిగా ఆయన మంచి గుర్తింపు పొందారని తెలిపారు.

సూరారం పోలీస్ స్టేషన్ సీఐగా మరోసారి బాధ్యతలు చేపట్టడం స్థానిక ప్రజలకు సంతోషకర విషయమని పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో సూరారం పరిధిలో శాంతి భద్రతలు మరింత బలోపేతం కావడంతో పాటు ప్రజలకు సత్వర న్యాయం, మెరుగైన పోలీసు సేవలు అందుతాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. చివరగా, సూరారం సీఐ కే బాలరాజుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, గతంలో మాదిరిగానే ప్రజాసేవకు అంకిత భావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.


# పీఆర్సీ అమలు చేయకపోతే ఉద్యమం తప్పదు

**– పీఆర్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్ రెడ్డి**



**ఆదాబ్ హైదరాబాద్, చేవెళ్ల :** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలంలో పీఆర్‌టీయూటీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ చేవెళ్ల, జడ్పీహెచ్ఎస్ మల్కాపూర్, జడ్పీహెచ్ఎస్ బాయ్స్ చేవెళ్ల పాఠశాలలను జిల్లా అధ్యక్షుడు సామల మహేందర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెప్టెంబర్ 1లోపు రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీని అమలు చేసి, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో కలిసి ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులను వెంటనే అమల్లోకి తీసుకువచ్చి అన్ని కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 2003 తర్వాత నియమితులైన ఉపాధ్యా యులకు హైకోర్టు ఉత్తర్వుల మేరకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఎన్నికల హామీ ప్రకారం సీపీఎస్‌ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో జాప్యం కారణంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల్లో అసంతృప్తి పెరుగుతో ందన్నారు. అలాగే ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చొరవతో త్వరలో ఇన్-సర్వీస్ టెట్ నిర్వహించనున్నందున ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని సూచించారు. రేషనలైజేషన్‌కు సంబం ధించిన జీవో-25లో సవరణలు చేసి, త్వరలోనే రేషనలైజేషన్‌తో పాటు బదిలీల ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల శాఖ అధ్యక్షుడు దయానందం, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, రాష్ట్ర బాధ్యులు అంజయ్య, బల రాం, జిల్లా బాధ్యులు వెంకటయ్య, బుచ్చిబాబు, మండల కార్యదర్శి శివకుమార్, కుమార్, కరుణాకర్ రెడ్డి, వెంకటయ్య, వెంకటేశం, బాలాజీతో పాటు పీఆర్‌టీయూటీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావంపై ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో మంత్రుల సమీక్ష




**ఆదాబ్ సైబరాబాద్, నల్గొండ :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవనంలో ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనే చర్యలు, ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం, రైతులకు అవసరమైన ముందస్తు సన్నాహకాలపై ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్లు, ఎస్పీలు తదితర అధికారులు పాల్గొని ఎల్ నినో పరిస్థితులపై తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు.

# ఎస్ఐఆర్-2026పై అవగాహన కల్పించాలి



**ఆదాబ్ సైబరాబాద్ కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి పరిధిలో నంది చౌక్ పార్క్, జయభేరి పార్క్‌లలో నిర్వహించిన ఎస్ఐఆర్-2026 (ప్రత్యేక ఓటరు నమోదు) అవగాహన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు కావాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలను పరిశీలించి అవసరమైన సవరణలు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలకమని పేర్కొంటూ, ఎస్ఐఆర్-2026 కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, డీసీసీ కమిటీ జనరల్ సెక్రటరీ బైరి ప్రశాంత్ గౌడ్, అన్నారం గోపాల్ రెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి గోపాల్ రెడ్డి, ఏ-బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏరోళ్ల కృష్ణ, ఎస్.కె. ఇబ్రహీం, శ్రీనివాస్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ కోసం జారీ చేసిన జీవో నెంబర్ 641 వెంటనే రద్దు చేయాలి

**– రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య**



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్, జులై 20:** సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో నెంబర్ 641 వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోమండల కార్యదర్శులు ముఖ్యులతో దేవీ గ్రాండ్ హోటల్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించి ఈ ప్రకటన ఆయన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు మండలంలో సిద్దాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల గ్రామాలతో పాటు గిరిజన తండాలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని పొల్యూషన్ బారినపడి అక్కడున్న ప్రజానీకంతో పాటు వర్షాకాలంలో అక్కడ నుంచి ప్రవహించే నీరు రాజేంద్రనగర్ హిమాయత్ సాగర్ చెరువులో కలవడంతో త్రాగునీరు సాగునీరు కూడా కలుషితమైపోయి ప్రజలందరూ కూడా రోగాల బారిన పడి అనారోగ్యాల గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఈ 641 జీవో కాంగ్రెస్ షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఈర్లపల్లి శంకర్ గారికి తెలియకుండానే వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు జీవో రాకుండా ఆపాల్సింది పోయి జీవో వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కొత్తూరు కేశంపేట మిగతా మండలాల నాయకత్వం పోరాటాలకు సిద్ధం కావడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు వారు ఎవరి మీద పోరాటాలు చేస్తున్నారు కనీసం వారి కన్నా అవగాహన ఉందా అని ఆయన ఎదవ చేశారు కాంగ్రెస్ పార్టీ వారికి చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి పోయి జీవో రద్దు కోసం ప్రయత్నించాలి కానీ ప్రజల విశ్వాసం పొందడానికి అదే ప్రజలను సమీకరించి పోరాటాలు చేయడం ఇది ఓట్ల రాజకీయం కాదా అని ఆయన అడిగారు షాద్ నగర్ నియోజకవర్గం హైదరాబాద్ నగరానికి కూత పెట్టు దూరంలో ఉ ందని అతివేగంగా అభివృద్ధి అవుతున్న పట్టణాలలో షాద్నగర్ మొదటి స్థానంలో ఉందని భవిష్యత్తు తరాలకు ఈ డంపింగ్ యార్డ్ వల్ల తీవ్రమైన అనారోగ్యాలతో పాటు

పుట్టే పసిపిల్లలకు కూడా కాలుష్య బారిన పడి అంగవైపర్యంతో పుట్టే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు ప్రజలకు మంచి చేస్తే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా స్వాగతిస్తామని అదే ప్రజలకు నష్టం కలిగేదిగా ఉంటే కచ్చితంగా వ్యతిరేకిస్తామని ఆయన గంట పదంగా తెలిపారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా సిద్దాపూర్ పరిధిలో బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీల నుంచి అనేక భూములను సేకరించిందని ఆ భూములలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆలోచన చేసిందని అప్పుడు కూడా మేము ప్రశ్నించామని ఆయన అన్నారు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి

ఎస్సీ ఎస్టీల భూములే ఉన్నాయా మిగతా వర్గాల భూములు ఎందుకు సేకరించలేకపోయారు పొల్యూషన్ రాయిత పరిశ్రమలు అయితే స్వాగతిస్తాం పొల్యూషన్ పరిశ్రమలు అయితే ఇక్కడ పెట్టాల్సిన అవసరం లేదని ఆ సందర్భంగా మేము డిమా ండ్ చేయడం జరిగింది ఆ ప్రభుత్వం పోయి ప్రజాపాలనట్టు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కానీ కాంగ్రెస్

రేవంత్ రెడ్డిప్రభుత్వం నేడు ప్రజలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపి ంచే ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం హేనమైన చర్యాని ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వెంటనే ఉపసంతించుకోవాలి లేనియెడల సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ కొత్తూరు మండల కార్యదర్శి ఎండి షకిల్ సిపిఐ కేశంపేట మండల కార్యదర్శి గోవిందు నాయక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ జిల్లేడు చౌదరిగుడా మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ కొందుర్గు మండల కార్యదర్శి భాగాళ నరసింహ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆకాష్ నాయక్ ఎండి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మితిమీరిన వేగం.. విద్యార్థి మృతి



**ఆదాబ్ సైబరాబాద్ , జవహర్‌నగర్ :** యాప్రాల్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థి వెల్లంగులం వరుణ్ (22) మృతి చెందాడు. జవహర్‌నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం తెల్లవా రుజామున హెచ్‌పీ--37--డీ--1736 నంబరు గల వెంటో కారులో ఇంటికి వస్తుండగా ఓం శ్రీ సిగ్నెట్ అపార్ట్‌మెంట్స్ సమీపంలో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న వాలు ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వరుణ్‌కు తీవ్ర గాయాలు కాగా, మిలిటరీ ఆసు పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. కారులో ఉన్న మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు జవహర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దళితుల ఇళ్ళ ల్లోకి వెళ్ళడానికి దారి ఇవ్వరా

**– వక్స్ బోర్డ్ పేరుతో దళితుల ఇళ్లల్లోకి వెళ్లకుండా కంచె**

**– చిన్న ఎల్కిచర్ల గ్రామంలో తతంగం" పట్టించు కోని అధికారులు**

**– జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ ను కలిసిన బీజేపీ నాయకులు" ఎంకనోళ్ళ వెంకటేష్**



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్, జులై20:** కొందుర్గు మండలం చిన్న ఎల్కిచర్ల గ్రామంలో దళితుల ఇళ్ళ ముందు నుండి వక్స్ బోర్డ్ పేరుతో కంచె (పెన్సింగ్ ) వేయడం జరిగిందని, ఇంట్లో నుంచి బయటకు వెళ్లేందుకు బయట నుంచి ఇంట్లో కి వెళ్ళడానికి కూడా జాగ లేకుండా ఒక కంచె ఏర్పాటు చేశారని బాధితులు గోపి నర్సింలు, గోపి బాను చందర్, పి, మల్లేష్,ఎం వెంకటేష్,లతో కలిసి నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు ను కలిసి సమస్య వివరించిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎంకనోళ్ళ వెంకటేష్ యెంకనోళ్ల వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న ఎల్కిచర్ల గ్రామంలో ఒక ఆరు కుటుంబాల ఇళ్ళ ముందు గ్రామస్థులు లతో కలిసి కొందరు వ్యక్తులు వక్స్ బోర్డ్ పేరుతో కంచె వేయడం జరిగిందని.

ఇళ్ళ ముందు దారి లేకుండా ఇంట్లో కి వెళ్లడం కానీ బయటకి వెళ్లడం కానీ కష్టం గా మారింది.

బైకు లు పెట్టుకొనుటకు, పిల్లలను స్కూల్ కి పంపాలన్న ఎలాంటి వాహనాలు రావడం లేదని బాధితులు వాపోయారని తెలిపారు దీని పై పై అధికారులకి పిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని సోమవారం రోజు బాధితులతో కలిసి హైదరాబాద్ లో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబుని కలిసి సమస్య వివరించడం జరిగింది అని పేర్కొన్నారు.

# సీఎం ప్రజావాణి పనితీరుకు మధ్యప్రదేశ్ తహసీల్దార్ల ప్రశంసలు




**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యల పరిష్కారంలో సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని మధ్యప్రదేశ్ రాష్ట్ర తహసీల్దార్లు ప్రశంసించారు. వినూత్నంగా అమలవుతున్న ఈ విధానాన్ని అధ్యయనం చేసేందుకు తమ రాష్ట్రానికి చెందిన వివిధ శాఖల అధికారులు తరచూ ప్రజావాణిని సందర్శిస్తున్నట్లు వారు తెలిపారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో నిర్వహించిన 239వ సీఎం ప్రజావాణి కార్యక్రమాన్ని మధ్యప్రదేశ్ తహసీల్దార్ల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా స్టేట్ నోడల్ అధికారి కే. విద్యాసాగర్ ప్రజావాణి నిర్వహణ, ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కార విధానంపై అధికారులకు వివరించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే వ్యవస్థగా సీఎం ప్రజావాణి రాష్ట్రంలో కేంద్ర బిందువుగా నిలుస్తోందని మధ్యప్రదేశ్ అధికారులు అభిప్రాయపడ్డారు. కాగా, శుక్రవారం నిర్వహించిన 239వ సీఎం ప్రజావాణిలో మొత్తం 260 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు.

# రూ.48.65 లక్షలతో యూజీడీ పైప్‌లైన్ పనులు

**– ఆల్విన్ కాలనీలో శంకుస్థాపన**



**ఆదాబ్ సైబరాబాద్, శేరిలింగంపల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో మహంకాళి నగర్ చౌరస్తా నుంచి తులసి వనం ఔట్‌లెట్ వరకు రూ.48.65 లక్షల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) పైప్‌లైన్ నిర్మాణ పనులకు పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, జలమండలి అధి కారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మా ట్లాడుతూ, భూగర్భ డ్రైనేజీ సమస్యల శాశ్వత పరిష్కారమే తమ లక్ష్యమన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకుని అత్యవసర ప్రాంతాల్లో ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మహంకాళి నగర్‌లో ఎన్నో ఏళ్లుగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు ఈ పనులు చేపట్టడం ఆనందంగా ఉ ందన్నారు. కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, యూజీడీతో పాటు స్వచ్ఛమైన తాగునీటి పైప్‌లైన్ వ్యవస్థను కూడా బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనులను వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆరెకపూడి గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జనరల్ మేనేజర్ హరిశంకర్, డీజీఎం శ్రీనివాసరాజు, మేనేజర్ అనిల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

TGTEL/26/A4985

## ఎస్ఐఆర్ విజయవంతానికి కార్యాచరణ

**– కుషాయిగూడలో కాంగ్రెస్ నాయకుల చర్చ**



**ఆదాబ్ సైబరాబాద్ , కాప్రా :** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసేందుకు కాంగ్రెస్ నాయకులు సోమవారం కుషాయిగూడలో సమావేశమయ్యారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌తో ఉమ్మడి చర్లపల్లి డివిజన్ మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, బత్తుల శ్రీకాంత్ యాదవ్ సమావేశమై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చేపట్టాల్సిన చర్యలు, క్షేత్రస్థాయిలో నిర్వహించాల్సిన అవగాహన కార్యక్రమాలు, పార్టీ శ్రేణుల సమన్వయంపై పలు సూచనలు చేశారు.
ఎస్ఐఆర్ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేలా కార్యాచరణ చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.

## పిల్లిగుండ్ల, పొద్దుటూరులో మాదకద్రవ్యాలపై పోలీసుల తనిఖీలు ప్రజలకు అవగాహన



**ఆదాబ్ సైబరాబాద్,శంకర్‌పల్లి:** శంకర్‌పల్లి మండలంలోని పిల్లిగుండ్ల, పొద్దుటూరు గ్రామాల్లో సోమవారం ఎస్ఐ పద్మ ఆధ్వర్యంలో ఈగల్ టీం ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, పాన్ షాపులను తనిఖీ చేసి మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలపై పరిశీలించారు. చట్టవిరుద్ధంగా మత్తు పదార్థాల విక్రయం జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యాపారులకు హెచ్చరించారు. అనంతరం పిల్లిగుండ్ల గ్రామ చౌరస్తాలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో గ్రామస్తులు, యువతకు పలు కీలక అంశాలపై సూచనలు చేశారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, చైన్ స్నాచింగ్ ఘటనల నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలి, చిన్నారుల భద్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాల బారిన పడకుండా పాటించాల్సిన సూచనలు, రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పద్మ మాట్లాడుతూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజల సహకారంతోనే నేరాలను సమర్థవంతంగా అరికట్టగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈగల్ టీం సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.ద

## ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం.. హైదరాబాద్‌లో దరఖాస్తు బ్రోచర్ విడుదల




**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** రాష్ట్రంలోని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నగరానికి విస్తరించింది. హైదరాబాద్‌లోని హైడ్రా/క్యూర్ పరిధిలో అల్పాదాయ వర్గాల (ఎల్ఐజి) కోసం అపార్ట్‌మెంట్ తరహా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.
ఈ ప్రాజెక్టును మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌తో పాటు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా దరఖాస్తు విధానం, అర్హతల వివరాలతో కూడిన అధికారిక బ్రోచర్‌ను విడుదల చేశారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తొలి విడతలో సొంత స్థలం ఉన్న వారికి 4.5 లక్షల ఇళ్లు మంజూరు చేశామని, అందులో రెండు లక్షలకు పైగా ఇళ్లు ఆగస్టు నాటికి పూర్తవుతాయని తెలిపారు. రెండో విడతలో మరో 2.5 లక్షల ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. సొంత స్థలం లేని నిరుపేదల కోసం ఇప్పుడు నగరంలో ఎల్ఐజీ ఇళ్ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు.రాష్ట్రంలోని 26 నియోజకవర్గాల్లో 500 అపార్ట్‌మెంట్ తరహా ఇళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. ఒక్కో ఫ్లాట్ 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో అన్ని మౌలిక వసతులతో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. వార్షిక ఆదాయం రూ.6 లక్షలలోపు ఉండి, సొంత ఇల్లు లేదా స్థలం లేని కుటుంబాలు ఈ పథకానికి అర్హులని మంత్రి స్పష్టం చేశారు.

## చంద్రుని వైపు విద్యార్థుల చూపు

**– ఖమ్మం త్రివేణి పాఠశాలలో అంతర్జాతీయ చంద్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ**



**ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం :**జూలై 20 అంతర్జాతీయ చంద్ర దినోత్సవం (ఇంటర్నేషనల్ మూన్ డే ) సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చంద్రుని విశేషాలు, అంతరిక్ష పరిశోధనలు, చంద్రయాన్ విజయాలపై సెమినార్, స్మార్ట్ యాక్టివిటీలు, విద్యార్థులచే ప్రసంగాలు నిర్వహించారు.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల విజ్ఞానాన్ని విస్తృతం చేస్తాయని ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ సందీప్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ-విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘విశ్వగురు వరల్డ్ రికార్డు’

**– ఒక గంట 15 నిమిషాల్లో 50 చిత్రాలు గీసి**
**– అరుదైన రికార్డు నమోదు**
**– చేసుకున్న ఐదున్నరేళ్ల మాస్టర్ వేదార్థ్**



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** చిత్రలేఖనంలో అరుదైన ఘనత సాధించాడు. కేవలం గంటా 15 నిమిషాల్లో "ఏనుగు" థీమ్‌పై 50 చిత్రాలు గీసి విశ్వగురు వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించాడు. నిజాంపేట్‌కు చెందిన డాక్టర్ ఉప్పల మణికంఠ, డాక్టర్ శ్రీలత దంపతుల కుమారుడైన వేదార్థ్ నిజాంపేట్‌లోని కేపీఆర్ దివ్య ప్రభాస్ ఎన్‌క్లేవ్ కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో తన అసాధారణ ప్రతిభను ప్రదర్శించాడు. సద్గురు ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థి అయిన వేదార్థ్ ప్రత్యక్షంగా 50 విభిన్న ఏనుగు చిత్రాలను గీసి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. వేదార్థ్ ప్రతిభను పరిశీలించిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ఈ ఘనతను అధికారికంగా "విశ్వగురు వరల్డ్ రికార్డు"గా నమోదు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి లక్ష్మీకాంతం మాట్లాడుతూ, వేదార్థ్ గీసిన ప్రతి చిత్రంలో భావవ్యక్తీకరణ అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ సత్యవోలు రాంబాబు, డాక్టర్ సారంగపాణి, ప్రముఖ చిత్రకారుడు సురేష్, ప్రముఖ వాస్తు నిపుణుడు, ఈనాడు కాలమిస్ట్ కృష్ణాది శేషు, హైకోర్టు న్యాయవాది సీహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేదికపై వేదార్థ్ ఏకాగ్రతతో వరుసగా 50 చిత్రాలను గీయడం అతిథులు, కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ కనబరిచిన వేదార్థ్‌ను అతిథులు అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## మోసాల వెంచర్‌కు గ్రామపంచాయతీ బ్రేక్..!

- సర్వే పూర్తయ్యే వరకు అమ్మకాలు బంద్ చేయాలి
- 10% భూమి ప్రభుత్వ భూమి అప్పగించే వరకు ఎలాంటి కార్యకలాపాలకు అనుమతి లేదు
- కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ బాడీ ఏకగ్రీవ తీర్మానం




**ఆదాబ్ సైబరాబాద్, కొత్తూరు :** కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని సన్‌రైజ్ వెంచర్‌లో అనేక అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని గ్రామపంచాయతీ పాలకవర్గం తీవ్ర ఆరోపణలు చేసింది. గ్రామపంచాయతీకి చట్టబద్ధంగా రావాల్సిన 10 శాతం భూమిని ఇప్పటికీ అప్పగించకపోవడం, ప్రభుత్వానికి చెందిన ఒక ఎకరం ఒక గుంట భూమిని సర్వే చేసి గ్రామపంచాయతీకి అప్పగించకపోవడం, గ్రామ క్రీడా ప్రాంగణం రక్షణలో అధికారులు విఫలం కావడం వంటి అంశాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.వెంచర్‌లో జరుగుతున్న అక్రమాలు అధికారుల కంటికి కనిపించడం లేదా? ప్రజల ఫిర్యాదులు చెవులకు వినిపించడం లేదా అని గ్రామపంచాయతీ సభ్యులు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించారు.ఇలాంటి పరిస్థితుల్లో కూడా వెంచర్ యాజమాన్యం ప్లాట్ల విక్రయాలు, కొనుగోళ్లు మరియు ఇతర కార్యకలాపాలను యథేచ్ఛగా కొనసాగించడం దురదృష్టకరమని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో కోడిచెర్ల తండా గ్రామపంచాయతీ సమావేశంలో పాలకవర్గం ఈరోజు ఏకగ్రీవంగా కీలక తీర్మానం చేసింది. గ్రామపంచాయతీకి రావాల్సిన 10 శాతం భూమిని పూర్తిగా అప్పగించే వరకు, ప్రభుత్వ భూమి ఒక ఎకరం ఒక గుంటకు సర్వే పూర్తి చేసి గ్రామపంచాయతీకి అప్పగించే వరకు, గ్రామ క్రీడా ప్రాంగణాన్ని రక్షించే వరకు సన్‌రైజ్ వెంచర్‌లో ఎలాంటి విక్రయాలు, కొనుగోళ్లు, రిజిస్ట్రేషన్లు లేదా ఇతర కార్యకలాపాలు జరగకుండా వెంటనే నిలిపివేయాలని తీర్మానించింది.అదేవిధంగా సంబంధిత అధికారులు వెంటనే సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిని గ్రామపంచాయతీకి అప్పగించాలని, గ్రామపంచాయతీకి హక్కుగా రావాల్సిన 10 శాతం భూమిని పూర్తి స్థాయిలో ఇప్పించాలని పాలకవర్గం డిమాండ్ చేసింది.అప్పటి వరకు సన్‌రైజ్ వెంచర్‌లో ఎలాంటి అమ్మకాలు, కొనుగోళ్లు, అభివృద్ధి పనులు లేదా ఇతర కార్యకలాపాలునిర్వహించకూడదని గ్రామపంచాయతీ బాడీ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సమావేశంలో స్పష్టం చేశారు.

# ప్రజావాణికి 18 వినతులు

**– ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: జోనల్ కమిషనర్**



**ఆదాబ్ సైబరాబాద్, మల్కాజిగిరి :** మల్కాజిగిరి జోనల్ కార్యాలయంలో సోమవారం జోనల్ కమిషనర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 18 వినతులు అందాయి. అందిన ఫిర్యాదులను పరిశీలించిన జోనల్ కమిషనర్, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ విభాగానికి అత్యధికంగా 8 ఫిర్యాదులు రాగా, పట్టణ ప్రణాళిక విభాగానికి 6, పారిశుధ్యానికి 2, పరిపాలనకు 1, యూసీడీ విభాగానికి 1 ఫిర్యాదు అందింది. సర్కిల్‌ల వారీగా కీసర, మల్కాజిగిరి సర్కిళ్ల నుంచి తలా 7, మౌలాలి నుంచి 3, అల్వాల్ నుంచి 1 ఫిర్యాదు అందగా, బోయిన్‌పల్లి సర్కిల్ నుంచి ఎలాంటి ఫిర్యాదు నమోదు కాలేదు.
ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ జకియా సుల్తానా, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ప్రజల వినతులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించి నివేదిక సమర్పించాలని జోనల్ కమిషనర్ అధికారులను ఆదేశించారు

## జర్నలిస్టుల సమస్యల సాధనకు రాజీలేని పోరాటం

**– అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు, గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తాం**
**– టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి**





**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ జులై20:**రంగారెడ్డి జిల్లా, జూలై 20: జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ నిరంతరం అండగా ఉంటుందని, సమస్యల సాధనలో రాజీలేని పోరాటం చేస్తామని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సోమవారం మంచాల మండలం కాగజ్‌ఘాట్‌లోని సిరి నేచర్ వ్యాలీ రిసార్ట్‌లో మంచాల, యాచారం మండలాల టీయూడబ్ల్యూజే సంయుక్త విస్తృత స్థాయి సమావేశం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు కనీస సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లైన అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రెడిటేషన్ కార్డుల మంజూరు, కార్పొరేట్ వైద్యం అందేలా ఉచిత హెల్త్ కార్డుల పునరుద్ధరణ, కుటుంబాలకు భరోసానిచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్ (ప్రమాద బీమా) సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ డిమాండ్లు నెరవేరే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులంతా విభేదాలు వీడి ఒకే తాటిపైకి వచ్చి యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సలీం పాషా, ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ మాట్లాడుతూ, మండల స్థాయి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, స్థానిక సమస్యల పరిష్కారంపై త్వరలో జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు లేదా అక్రమ కేసులు నమోదైతే యూనియన్ తీవ్రంగా స్పందించి, లీగల్ సెల్ ద్వారా పూర్తి న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో జర్నలిస్టుల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి శశిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పాండు యాదవ్, పాండురంగారెడ్డి, సంయుక్త కార్యదర్శులు దారుగుపల్లి సత్యనారాయణ, ఆంజనేయులు, సూర్యనారాయణ, రమేష్, మాజీ జిల్లా అధ్యక్షుడు ఆనంతుల శ్రీనివాస్, ఈసీ సభ్యుడు ఇలియాజ్, సీనియర్ నాయకులు భూపాల్ రెడ్డి, శ్రీనివాస్, పాండు తదితరులు పాల్గొని జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు స్థానిక కమిటీలు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. మంచాల, యాచారం మండలాల ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా జర్నలిస్టులు, వివిధ పత్రికల విలేఖరులు, యూనియన్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మంచాల మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీమండల అధ్యక్షుడిగా కోటప్ప, ప్రధాన కార్యదర్శిగా రంజిత్, కోశాధికారిగా శాస్త్రి,ఉపాధ్యక్షులుగా మహేష్, మధుసూదన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యాచారం మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీ మండల అధ్యక్షుడిగా పెంటయ్య, ప్రధాన కార్యదర్శిగా మహేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

TGTEL/26/A4985

ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD



# ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్.. 11 బైకుల స్వాధీనం

**– సీసీ కెమెరాలతో నిందితుడి అరెస్ట్.. పోలీసు బృందానికి డీసీపీ ప్రశంసలు**



**ఆదాబ్ సైబరాబాద్, నేరేడ్మెట్ :** నగరంలో వరుసగా ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న ఓ నిందితుడిని నేరేడ్మెట్ పోలీసులు అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 11 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఇప్పటివరకు 14 బైకులు దొంగిలించినట్లు నిందితుడు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో చోరీ చేసిన వాహనాలను కొనుగోలు చేసిన ఓ రిసీవర్‌ను కూడా అదుపులోకి తీసుకోగా, మరో రిసీవర్ పరారీలో ఉన్నాడని, అతడిని త్వరలోనే అరెస్టు చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి డీసీపీ మాట్లాడుతూ, సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితుడిని గుర్తించి అరెస్టు చేయడం సాధ్యమైందని తెలిపారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని, ప్రజలు ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, ద్విచక్ర వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలు అమర్చుకోవాలని, దీంతో వాహనం చోరీకి గురైనా త్వరగా గుర్తించి స్వాధీనం చేసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.

కేసును విజయవంతంగా ఛేదించిన నేరేడ్మెట్ సీఐ, క్రైమ్ ఎస్సై చంద్రశేఖర్‌తో పాటు పోలీసు బృందాన్ని డీసీపీ అభినందించి రివార్డులు అందజేశారు.

# గ్యాస్ సిలిండర్ పేలుడు కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చెల్ :** జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2022లో సంచలనం సృష్టించిన గ్యాస్ సిలిండర్ పేలుడు కేసులో నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధించింది. మెద్చల్--మల్కాజిగిరి జిల్లా మెద్చల్‌లోని అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి శ్రీమతి జి. భానుమతి ఈ మేరకు తీర్పు వెలువరించారు. జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన భునేశ్వర్ సింగ్ (50)పై హత్య (ఐపిసి 302), అగ్ని ప్రమాదం సృష్టించడం (ఐపిసి 436), సాక్ష్యాలను నాశనం చేయడం (ఐపిసి 201) కేసుల్లో నేరం రుజువుకావడంతో హత్య కేసులో జీవిత ఖైదు, రూ. 1,000 జరిమానా, అగ్ని ప్రమాదం సృష్టించిన కేసులో 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 500 జరిమానా, సాక్ష్యాలను నాశనం చేసిన కేసులో 3 నెలల కఠిన కారాగార శిక్ష, రూ. 500 జరిమానా విధించింది. 2022 జూలై 26న రాత్రి




జీడిమెట్ల రామ్‌రెడ్డి నగర్‌లోని ఓ భవనంలో గ్యాస్ సిలిండర్ పేలుడు సంభవించి ఇద్దరు కార్మికులు మృతి చెందారు. తొలుత ప్రమాదంగా భావించిన ఈ ఘటనపై జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేపట్టగా, ఇది పథకం ప్రకారం చేసిన హత్యగా తేలింది. దర్యాప్తులో ఉద్యోగ ఎంపిక విషయంలో ఏర్పడిన ఆగ్రహంతో భునేశ్వర్ సింగ్, బీరేంద్ర కుమార్ సింగ్, ఇబాదత్ అన్సారీ అనే ఇద్దరిపై కర్రతో దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం నేరాన్ని ప్రమాదంగా చిత్రీకరించేందుకు గ్యాస్ లీక్ చేసి బట్టలకు నిప్పంటించడంతో భారీ పేలుడు సంభవించి భవనం దెబ్బతింది. పేలుడులో నిందితుడికీ కాలిన గాయాలు కాగా, అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు 2022 ఆగస్టు 11న నిందితుడిని అరెస్ట్ చేసి, విచారణ పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి పై శిక్షలు విధించింది. ఈ వివరాలను సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి వెల్లడించారు.

# పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య,సంక్షేమానికి అవగాహనా పెంపొందించాలి

**– పి ఎఫ్, ఈ ఎస్ ఐ పై అవగాహన శిబిరం**

**– వారానికి ఒక రోజు సెలవు కల్పించాలని డిప్యూటీ కమిషనర్‌కు సామజిక కార్యకర్త, మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్ వినతి**



**ఆధాబ్ సైబరాబాద్, కీసర:** కీసర పరిధిలోని పారిశుద్ధ కార్మికుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం కీసర మండల సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ డిప్యూటీ కమిషనర్‌కు సమగ్ర వినతిపత్రం సమర్పించారు. అంకిరెడ్డిపల్లి, కీసర, యాద్గారిపల్లి, చీర్యాల, తిమ్మాయిపల్లి, నర్సంపల్లి గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న 90 మందికి పైగా పారిశుద్ధ కార్మికులకు పి ఎఫ్, ఈ ఎస్ ఐ పథకాలపై ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించాలని కోరారు. వారి జీతాల నుంచి గత రెండు సంవత్సరాలుగా పి ఎఫ్, ఈ ఎస్ ఐ నిధులు మినహాయింపులు జరుగుతున్నప్పటికీ, ఖాతా వివరాలు, ఐడి నంబర్లు, క్లెయిమ్ ప్రక్రియ, ఆసుపత్రి సేవల వినియోగం, ప్రభుత్వ ప్రయోజనాలపై సరైన అవగాహన లేకపోవడంతో కార్మికులు తమ హక్కులను పూర్తిగా వినియోగించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యం వచ్చినప్పుడు ఈ ఎస్ ఐ సేవలకు బదులుగా ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థిక భారం మోస్తున్న పరిస్థితి నెలకొన్నదన్నారు. పారిశుద్ధ కార్మికుల ఆరోగ్య రక్షణ దృష్ట్యా గ్లౌజులు, మాస్కులు, గమ్ బూట్లు, రిఫ్లెక్టివ్ జాకెట్లు వంటి వ్యక్తిగత రక్షణ పరికరాలను తప్పనిసరిగా అందించి, వాటి వినియోగంపై ఆరోగ్య శాఖ లేదా ఈ ఎస్ ఐ అధికారులతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని వినతిలో కోరారు. అలాగే పి ఎఫ్, ఈ ఎస్ ఐ చెల్లింపులు సక్రమంగా జమవుతున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించి, సమస్యలు ఉన్న కార్మికులకు వెంటనే పరిష్కారం చూపాలని సూచించారు. అదేవిధంగా తెలంగాణ కోడ్ ఆన్ వేజెస్ రూల్స్ --2021 ప్రకారం ప్రతి ఉద్యోగికి వారానికి కనీసం ఒక రోజు విశ్రాంతి దినం కల్పించాల్సిన నిబంధన ఉన్నప్పటికీ, పలువురు పారిశుద్ధ కార్మికులు ఎలాంటి సెలవులు లేకుండా నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వారానికి ఒక రోజు లేదా నెలకు నాలుగు రోజుల విశ్రాంతి దినం కల్పించడం ద్వారా వారి శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు కుటుంబ సభ్యులతో సమయం గడిపే అవకాశం లభిస్తుందని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక అవగాహన శిబిరం నిర్వహించి, సంబంధిత శాఖల అధికారులు, ఈ ఎస్ ఐ ప్రతినిధులు, ఆరోగ్య సిబ్బందిని ఆహ్వానించి కార్మికుల సందేహాలను నివృత్తి చేయడంతో పాటు అవసరమైన సేవలు అందించాలని తుడుం శ్రీనివాస్ డిప్యూటీ కమిషనర్‌ను కోరారు. కార్మికుల హక్కులు, ఆరోగ్య భద్రత, సామాజిక సంక్షేమం కోసం ఈ వినతులను సానుకూలంగా పరిశీలించి త్వరితగతిన అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ లౌకికవాదాన్ని నిరూపించుకోవాలి

**– భట్టి విక్రమార్కను డిప్యూటీ సీఎం పదవి నుండి తొలగించాలి**

**– ఎంబీటీ అధికార ప్రతినిధి అమ్జద్ ఉల్లా ఖాన్ డిమాండ్**




**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన అధికారిక నివాసంలో బాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి ధీరేంద్ర కృష్ణ శాస్త్రిని ఆహ్వానించి సన్మానించడం కాంగ్రెస్ పార్టీ లౌకికవాద వైఖరిపై తీవ్ర సందేహాలు కలిగిస్తోందని మజ్లిస్ బచావో తహ్రీక్ (ఎంబీటీ) అధికార ప్రతినిధి అమ్జద్ ఉల్లా ఖాన్ విమర్శించారు. భారత్‌ను "హిందూ రాష్ట్రం"గా మార్చాలని బహిరంగంగా వ్యాఖ్యానించిన వ్యక్తిని కాంగ్రెస్‌కు చెందిన ఉప ముఖ్యమంత్రి అధికారికంగా సత్కరించడం రాజ్యాంగంలోని లౌకిక స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. లౌకికవాదం గురించి ప్రసంగాలు చేయడం మాత్రమే కాకుండా, ఆ విలువలను ఆచరణలోనూ చూపించాలని కాంగ్రెస్ నాయకత్వానికి సూచించారు.

కాంగ్రెస్ పార్టీ తన లౌకికవాద నిబద్ధతను నిరూపించుకోవాలంటే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వెంటనే మల్లు భట్టి విక్రమార్కను డిప్యూటీ ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి, పార్టీ ప్రాథమిక సభ్యత్వాన్ని కూడా సస్పెండ్ చేయాలని అమ్జద్ ఉల్లా ఖాన్ డిమాండ్ చేశారు.

అలాగే, ఈ ఘటనపై కాంగ్రెస్ మైనారిటీ నేతలు ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించిన ఆయన, వారి నిశ్శబ్దం లౌకికవాదంపై వారి నిబద్ధత రాజకీయ అవసరాలకు మాత్రమే పరిమితమనే అభిప్రాయాన్ని బలపరుస్తుందని వ్యాఖ్యానించారు.

# దశ దిశ దినకర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు తాడ్వాయి మండలం గ్రామం కామారం

**– ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ నాయకులు**




**ఆదాబ్ సైబరాబాద్,ములుగు జిల్లా ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క ఆదేశాల మేరకు, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ములుగు జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి సూచనల మేరకు కామారం గ్రామానికి చెందిన దివంగత కోర్నిబెల్లి కాంతమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకిడి నరసింహారావు కామారం గ్రామ సర్పంచ్ కోర్నిబెల్లి సావిత్రి , నర్సాపురం గ్రామ సర్పంచ్ యాప మోహనరావు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం కోటేశ్వరరావు, రేగ నరేందర్, రేగ ఆనంద్, కాక నర్సింగరావు, మాజీ సర్పంచ్ కోర్నిబెల్లి లక్ష్మీ నరసయ్య , కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు కోర్నిబెల్లి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ, దివంగత కోర్నిబెల్లి కాంతమ్మ సేవలను స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టు కునే మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుణ్ని ప్రార్థించారు.

# హఫీజ్‌పేట్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన బీజేపీ నేతలు



**ఆదాబ్ సైబరాబాద్, శేరిలింగంపల్లి :** హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని గంగారం గ్రామం బస్తీ దవాఖాన, గంగారం ఎంపీపీ స్కూల్, ఇంజనీర్ ఎన్‌క్లేవ్, హుడా కాలనీ, ఆర్టీసీ కాలనీ, మై హోమ్ జ్యువెల్ ప్రాంతాల్లో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు సోమవారం పరిశీలించారు. బీజేపీ జిల్లా ఇంచార్జి డాక్టర్ కోరదాల నరేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి, హఫీజ్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు కైతాపురం జితేందర్‌లు ఆయా పోలింగ్ బూత్‌లలో బీఎల్‌వోలు, బీజేపీ బీఎల్ఏ-2లతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, ఓటరు పేర్ల చేర్పులు, మార్పులు, తొలగింపుల ప్రక్రియను సమీక్షించారు. ఎస్ఐఆర్ కార్యక్రమం పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు చేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రమణయ్య, డివిజన్ ఉపాధ్యక్షుడు ప్రసాద్ పాత్రో, కోశాధికారి సుభాష్, నాయకులు మోహన్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్, రామ్‌రెడ్డి, యువ మోర్చా ప్రధాన కార్యదర్శి బాలరాజు, సూర్య, తరుణ్, భాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాట్స్ అంటే ఉపయోగమే.. కానీ అతిగా తీసుకుంటేనే అనారోగ్యకరం..

భారతీయుల ఆహారపు అలవాట్లలో గత కొన్ని దశాబ్దాలుగా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఒకప్పుడు ఇంట్లో వండిన సాంప్రదాయ వంటకాలే ప్రధాన ఆహారంగా ఉండేవి. ప్రస్తుతం వాటి స్థానంలో చిరుతిండ్లు, ప్యాకెట్ స్నాక్స్, ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీలు ఎక్కువగా చోటు దక్కించుకుంటున్నాయి. ఈ మార్పుల కారణంగా ఆహారంలో ఉపయోగించే కొవ్వుల (ఫ్యాట్స్) నాణ్యత, పరిమాణం ఆరోగ్యంపై చూపే ప్రభావం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో మంచి కొవ్వులను ఎంచుకోవడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఫ్యాట్స్ ఆరోగ్యానికి హానికరమైనవే అనే అపోహ చాలా మందిలో ఉంది. అయితే శరీరానికి శక్తిని అందించడం, కణాల నిర్మాణానికి తోడ్పడడం, విటమిన్ ఎ, డి, ఇ, కె వంటి కొవ్వులో కరిగే విటమిన్లను శరీరం గ్రహించేందుకు సహాయపడటం, ఎక్కువసేపు ఆకలి అవకుండా తృప్తి కలిగించడం వంటి కీలక బాధ్యతలను ఫ్యాట్స్ నిర్వహిస్తాయి. అందువల్ల వాటిని పూర్తిగా మానేయడం కాదు, సరైన రకం, సరైన మోతాదులో తీసుకోవడమే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఎన్నో రకాలు..మోనో అన్‌సాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ (ఎంయూఎఫ్ఏ), పాలీ అన్‌సాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ (పీయూఎఫ్ఏ) అధికంగా ఉండే వంటనూనెలు జీవక్రియలకు అనుకూలంగా పనిచేస్తాయి. అనేక వంటనూనెలలో కెరోటినాయిడ్లు, టోకోఫెరాల్స్, టోకోట్రియెనాల్స్, పాలీఫినాల్స్ వంటి సహజ యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిడేటివ్ ఒత్తిడిని, వాపులను తగ్గించడంలో సహాయపడతాయి. ఉదాహరణకు పామ్ ఆయిల్‌లో కెరోటినాయిడ్లు, టోకోట్రియెనాల్స్ సమృద్ధిగా లభిస్తాయి. అదే సమయంలో సాచ్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా అనేక



సంప్రదాయ ఆహారాలు, వంటనూనెలలో సహజంగానే ఉంటాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన పరిమితుల మేరకు తీసుకుంటే అవి కూడా సమతుల్య ఆహారంలో భాగమే అవుతాయి. ఆహారంలో ఉండే కొవ్వులను ప్రధానంగా కనిపించే కొవ్వులు కనిపించని కొవ్వులు పారిశ్రామిక ట్రాన్స్ ఫ్యాట్స్‌గా విభజిస్తారు. బియ్యం, ధాన్యాలు, పప్పుధాన్యాలు వంటి ఆహారాల్లో సహజంగా ఉండేవి కనిపించని కొవ్వులు. నెయ్యి, వెన్న, వంటనూనెలు, వనస్పతి వంటి వంట సమయంలో కలిపేవి కనిపించే కొవ్వులు. వీటిని అధికంగా ఉపయోగించడం వల్ల రోజువారీ కొవ్వు వినియోగం తెలియకుండానే పెరిగిపోతుంది. ముఖ్యంగా నూనెలను పదేపదే వేడి చేసి వాడితే హానికరమైన ఆక్సిడేషన్ పదార్థాలు, కొంతమేర ట్రాన్స్ ఫ్యాట్స్ ఏర్పడి ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారుతాయి. ఇవి ప్రమాదకరం..పాక్షిక హైడ్రోజనేషన్ ప్రక్రియ ద్వారా తయారయ్యే పారిశ్రామిక ట్రాన్స్ ఫ్యాట్స్ ను అత్యంత ప్రమాదకరమైనవిగా గుర్తించారు. ఇవి రక్తంలో కొవ్వుల సమతుల్యతను దెబ్బతీసి, రక్తనాళాల పనితీరును ప్రభావితం చేసి గుండె జబ్బులు, మధుమేహం వంటి సమస్యల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతాయి. వీటివల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనం ఉండదని శాస్త్రీయ అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పామ్ ఆయిల్ వంటి కొన్ని సహజంగా స్థిరంగా ఉండే నూనెలు అనేక ఆహార పదార్థాల తయారీలో పారిశ్రామిక హైడ్రోజనేషన్ అవసరం లేకుండానే ఫ్యాట్స్ ఉండవు.

# యూరిక్ యాసిడ్ సమస్య కేవలం పురుషుల్లోనే వస్తుందా.. నిపుణులు ఏం చెబుతున్నారు..?




యూరిక్ యాసిడ్ సమస్య వయసు పైబడిన వారిలో, ముఖ్యంగా పురుషుల్లో మాత్రమే కనిపిస్తుందని చాలా మంది భావిస్తారు. మటన్ లేదా అధిక ప్రోటీన్ తీసుకోవడం వల్లే ఈ సమస్య వస్తుందని కూడా అనుకుంటారు. అయితే జీవనశైలి, జీవక్రియల (మెటబాలిక్) సమస్యలు కూడా యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడానికి ప్రధాన కారణాలని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం ఈ సమస్య యువతలో, ముఖ్యంగా 30 ఏళ్ల వయసులో ఉన్న మహిళల్లో కూడా ఎక్కువగా కనిపిస్తున్నట్లు వెల్లడిస్తున్నారు. 30 ఏళ్ల వయసులో ఉన్న ఓ మహిళకు కీళ్ల నొప్పులు, అలసట, బరువు పెరగడం వంటి సమస్యలు రావడంతో పరీక్షలు చేయించగా యూరిక్ యాసిడ్ స్థాయిలు అధికంగా ఉన్నట్లు తేలింది. ఈ సమస్య వృద్ధాప్యంలోనే వస్తుందని భావించిన ఆమెకు ఈ ఫలితం ఆశ్చర్యాన్ని కలిగించింది. దీంతో యూరిక్ యాసిడ్ ఏ వయసులోనైనా పెరుగుతుందనే విషయంపై అవగాహన పెరుగుతోంది. ప్రొటీన్లు మాత్రమే కారణం కాదు..యూరిక్ యాసిడ్ పెరగడానికి కేవలం మటన్ లాంటి ఎర్రని మాంసం లేదా అధిక ప్రోటీన్ మాత్రమే కారణం కాదని నిపుణులు చెబుతున్నారు. అధికంగా చక్కెర తీసుకోవడం, తీపి పానీయాలు ఎక్కువగా తాగడం, ఊబకాయం, తగినంత నీరు తాగకపోవడం, జీవక్రియల్లో లోపాలు, సమయానికి ఆహారం తీసుకోకపోవడం వంటి అనేక కారణాలు కూడా ఈ సమస్యకు దారితీస్తాయి. యూరిక్ యాసిడ్ నియంత్రణ కోసం ఏ ఆహారం తినకూడదనే అంశంపైనే దృష్టి పెట్టడం సరిపోదని నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలోని అసలు కారణాలను గుర్తించి మొత్తం జీవనశైలిని మెరుగుపరచడం మరింత ముఖ్యమని చెబుతున్నారు. యూరిక్ యాసిడ్‌ను నియంత్రించేందుకు రోజంతా తగినంత నీరు తాగడం, శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరుచుకోవడం, అధిక చక్కెర తీసుకోవడాన్ని తగ్గించడం వంటి మార్పులు చేయాలని సూచిస్తున్నారు. జీవనశైలి మార్పులు అవసరం..ఇలాంటి జీవనశైలి మార్పులను క్రమం తప్పకుండా పాటించడం వల్ల యూరిక్ యాసిడ్ స్థాయిలు క్రమంగా తగ్గే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే సమస్యకు కారణమవుతున్న అంశాలను అర్థం చేసుకుని వాటిని సరిదిద్దడం ద్వారా దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు పొందవచ్చు. యూరిక్ యాసిడ్ అవసరం.

# క్యూర్ పరిధిలో ఎల్ఐజీ స్కీమ్ ప్రారంభం దరఖాస్తుల స్వీకరణ



హైదరాబాద్: రాజధానిలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పరిధిలో ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి తెలంగాణ ప్రభు త్వం శ్రీకారం చుట్టింది. సచివాలయంలో ఈ పథకాన్ని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ , శ్రీధర్‌బాబు, అజారుద్దీన్ ప్రారంభించారు. పథకం విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తుల ప్రక్రియపై ప్రకటన చేశారు. క్యూర్ పరిధిలోని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం స్థలం ఉన్నవారికి 4.50 లక్షల ఇళ్లు ఇచ్చామని, ఆగస్టు నాటికి 2 లక్షల పైగా ఇళ్లు పూర్తి కాబో తున్నాయని పొంగులేటి తెలిపారు. పేదలు నివసించే ప్రాంతంలోనే ఇల్లు ఇవ్వాలని నిర్ణయించామని, క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నామని అన్నారు. గజం రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షలు ఉన్న ప్రాంతంలో కూడా ఇళ్లు నిర్మించి ఇస్తున్నామని, 525 చదరపు అడుగులు ఉ ండేలా ప్లాట్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు."క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం రేపటి నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తుల స్వీకరిస్తారు. మీసేవ, వాట్సప్, వెబ్‌సైట్ ద్వారా అప్లై చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు రూ.100, ఈఎండీ రూ.10 వేలు ఉంటుంది. ఫ్లాటు రాని వారికి ఈఎండీ రూ.10 వేలు తిరిగి చెల్లిస్తారు. ఫ్లాటు పదేళ్ల పాటు అమ్మరాదని అద్దెకు ఇవ్వరాదని షరతు ఉంది. కుటుంబంలో ఒకరికి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేని వారికి తొలివిడతలో ప్రాధాన్యం ఇస్తాం" – పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రిధనికులు నివసించే చోటే పేదలకు ఇళ్లు : బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం వల్ల కట్టిన ఇళ్లు కూడా ఇవ్వలేకపోయారని, అప్పటి సర్కార్ నిర్మించిన ఇళ్లలో కొంత మందే నివసిస్తున్నారని మంత్రి తెలిపారు. కోర్ పరిధికి 30 కి.మీ. దూరంలో ఇళ్లు ఇచ్చిందని గుర్తు చేశారు. ఉ పాధికి దూరంగా ఉండ డంతో పేదలకు ఇచ్చిన ఇళ్లలో నివసించడానికి ఇష్టపడట్లేదని, ధనికులు నివసించే చోటే పేదలకు ఇళ్లు ఇవ్వాలనేదే తమ సంకల్పమని వెల్లడించా రు."రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా సంక్షేమ ం కొనసా గిస్తున్నాం. చివరి పేద వ్యక్తి వరకు ఇల్లు ఇవ్వాలనేదే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం. ఇల్లు నిర్మాణానికి ఇప్పటి వరకు రూ.5 లక్షలు ఇచ్చాం. భవిష్యత్తులో వందకు వంద శాతం ఇచ్చేలా ప్రయత్నిస్తాం. క్యూర్ ప్రాంతంలోనే ఇళ్ల కోసం 8.50 లక్షల అప్లికేషన్లు వచ్చాయి. మాటలు చెప్పి తప్పించుకోము. చేతల్లో చేసి చూపిస్తాం. ఎకరం రూ.300 కోట్లు పలికినా పేదవాడి కల నేరవేర్చేందుకు ఇల్లు నిర్మించి ఇస్తాం. వివాదాలు లేని ప్రాంతాల్లో పేదవాడికి ఇల్లు నిర్మించి ఇస్తాం. నియోజకవర్గాన్ని యూనిట్‌గా తీసుకుని ఇల్లు నిర్మించి ఇస్తాం" – పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రిఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ : లబ్ధిదారు 10 ఏళ్ల వరకు ఫ్లాట్ అమ్మకునే అవకాశం లేదన్న పొంగులేటి అవసరాల కోసం బ్యాంక్‌లో తనఖా పెట్టుకునేలా అవకాశం ఇస్తున్నామని తెలిపారు. కుటుంబానికి ఒకే ఫ్లాట్ కేటాయిస్తామని, అప్లికేషన్లు ఎక్కువ వస్తే డ్రా తీసి ఫ్లాట్లు కేటాయిస్తామన్నారు. ఆగస్టు 10 వరకు అప్లికేషన్లు పెట్టుకునేందుకు అవకాశముంటు ందని, మీసేవ, వాట్సప్, వెబ్‌సైట్‌లో అప్లికేషన్లు పెట్టుకోవాలని తెలిపారు. పారదర్శకంగా ఫ్లాట్లు కేటాయిస్తామని, ఫ్లాట్ల కేటాయింపులో పార్టీ, మతం, కులం ఏమీ అడగమని, తమ పార్టీకి ఓటు వేయాలని కూడా అడగమని స్పష్టం చేశారు. క్యూర్ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు. జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరిలో లక్ష ఫ్లాట్లు నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేని అల్పాదాయ వర్గాల కోసం ఈ పథకం తీసుకువస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో హౌసింగ్ బోర్డు టవర్లను నిర్మిస్తున్నారు. క్యూర్ పరిధిలో తొలి విడతలో 16 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి సుమారు 500 ఇళ్ల చొప్పున ఇళ్ల నిర్మాణం చేపడతారు.

## పేకాట స్తావరాంపై కీసర పోలీసుల మెరుపు దాడులు 12 మంది అరెస్ట్ - రూ.16,900/-రూపాయలు స్వాధీనం

– డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లో పేకాట – 19 పేకాట కట్టలు, 13 మొబైళ్లు సీజ్,



ఆధాబ్ సైబరాబాద్, కీసర: మేడ్చల్–మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత జూదం నిర్వహిస్తున్న ముఠాను విశ్వసనియా సమాచారం తో పోలీసులు అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు 19–07–2026న కీసర పోలీసులు డబుల్ బెడ్‌రూమ్ ఫేజ్–1, బ్లాక్ నెం.01, 5వ అంతస్తు, గది నెం.501లో ఆకస్మిక దాడి నిర్వహించారు. అక్కడ నగదు పందెం పెట్టి పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకున్న కీసర పోలీసులు. విచారణలో ఎం.జీ. బేగ్ ఈ జూదాన్ని నిర్వహిస్తున్నట్లు, ఎం.డి. అమీరుద్దీన్ అతనికి సహకరిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సులభంగా డబ్బు సంపాదించేందుకు ఇతర వ్యక్తులను కూడగట్టి జూదం నిర్వహిస్తున్నట్లు తేలింది. నిందితుల వద్ద నుండి రూ.16,900/– నగదు, 19 పేకాట కట్టలు, 13 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కీసర పోలీసులు తెలిపారు.


## డంపింగ్ యార్డు నిర్మూలనకు భారీ ర్యాలీ

– జవహర్‌నగర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన..
ప్రభుత్వంపై కొండల్ ముధిరాజ్ విమర్శలు




ఆదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ : జవహర్‌నగర్ డంపింగ్ యార్డును శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఫైరింగ్ రేంజ్ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు సాగిన ర్యాలీకి జవహర్‌నగర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బాషావోని కొండల్ ముధిరాజ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా కొండల్ ముధిరాజ్ మాట్లాడుతూ డంపింగ్ యార్డు కారణంగా జవహర్‌నగర్ ప్రజలు ఎన్నో ఏళ్లుగా కాలుష్యం, దుర్వాసన, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ప్రజలతో కలిసి ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ ర్యాలీలో మాజీ మేయర్ కావ్య, జేఏసీ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కో–ఆప్షన్ సభ్యులు, జిల్లా నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డంపింగ్ యార్డు నిర్మూలనకు అనుకూలంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

# స్కైరూట్ విక్రమ్-1లో సిరిసిల్ల బ్రదర్స్ - రాకెట్ లాంచ్‌లో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న అన్నదమ్ములు



సిరిసిల్ల : ఇటీవల 'విక్రమ్–1' రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపించిన 'స్కైరూట్ ఏరోస్పేస్' ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గడిస్తోంది. దేశంలోనే తొలి ప్రైవేట్ రాకెట్‌ను ప్రయోగించిన సంస్థగా నూ చరిత్ర సృష్టించింది. హైదరాబాద్? కేంద్ర ంగా పని చేస్తున్న ఈ స్టార్టప్? రూపొందించిన మొదటి ఆర్బిటాల్ ప్రయోగ వాహకమైన 'విక్రమ్–1'ను శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి శనివారం విజయవంతంగా ప్రయోగించారు. ఈ అంకుర సంస్థ? తొలి ప్రయత్నంలోనే భూ కక్ష్యలోకి శాటిలైట్లను ప్రవేశపెట్టడం వల్ల భారత ప్రైవేటు అంతరిక్షరంగ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేసినట్లైంది. అయితే, ఈ విజయంలో భాగస్వాములైన రాజన్న సిరిసిల్ల జిల్లా యువకులు ఇప్పుడు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందుతూ : ఈ ప్రయోగంతో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించిన స్కైరూట్? స్టార్టప్?లో సిరిసిల్ల పట్టణానికి చెందిన అడప సంతోష్, అడప కిరణ్, బొమ్మదేవి నాగరాజు కీలక పాత్ర పోషించారు. సామాన్య కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చి అంతర్జాతీయ స్థాయికి చేరుకునేలా అంతరిక్ష మిషన్?లో పాలుపంచుకొని యువతకు స్ఫూర్తి కలిగిస్తున్నారు. సాంకేతిక నైపుణ్యంతో పాటు పట్టుదల కృషి ఉ ంటే ఏదైనా సాధించగలమని ఈ యువ ఇంజినీర్లు చాటిచెబుతున్నారు. ఈ ముగ్గురు అన్నదమ్ములే : ఒకే పట్టణానికి చెందిన ఈ యువకుల్లో ఒకే ఇంటి నుంచి వచ్చిన వారూ ఉ న్నారు. అడప సంతోష్, కిరణ్?లు సొంత అన్నదమ్ములు. వీరు పదో తరగతి దాకా సిరిసిల్ల పట్టణంలోని సర్కారు బడిలోనే చదివారు. నిజామాబాద్, హైదరాబాద్?లో పాలిటెక్నిక్ డిప్లొమాలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ (ఈఈఈ) పూర్తి చేశారు. వీరి సమీప బంధువైన కామారెడ్డి జిల్లా కు చెందిన నాగరాజు బీటెక్‌లో సీఎస్ఈ చేశారు. ఈయనకు సంతోష్, కిరణ్‌లు వరుసకు అన్నదమ్ములు అవుతారు.?కీలక విధులు నిర్వర్తిస్తూ : నిజామాబాద్?లోని పాలిటెక్నిక్ కళాశాలలో అడప సంతోష్‌కుమార్ ఈఈఈ పూర్తి చేశారు. అనంతరం ఓ ప్రైవేట్ కాలేజీలో బీటెక్ చదివారు. ఆ తర్వాత భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో)లో మూడేళ్ల పాటు ఎలక్ట్రికల్ గ్రౌండ్ చెక్ అవుట్ విభాగంలో పనిచేశారు. స్కైరూట్ స్టార్టప్‌లో 2024 నుంచి ఏవియానిక్స్ గ్రౌండ్ చెక్ అవుట్ ఇంటిగ్రేషన్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. రాకెట్ ప్రయోగంలో కీలకమైన ఏవియానిక్స్ సిస్టమ్ సమీకరణ, టెస్టింగ్, గ్రౌండ్ చెక్ అవుట్ ప్రక్రియలను సమన్వయం చేసే బాధ్యతలను పర్యవేక్షించారు. టీం లీడర్?గా బాధ్యతలు చ : అడప కిరణ్‌కుమార్ డిప్లొమా పూర్తి చేసిన తర్వాత భారత రక్షణ అభివృద్ధి పరిశోధనా సంస్థలో పది సంవత్సరాల పాటు పలు విభాగాల్లో విధులు నిర్వహించారు. అనంతరం అయిదున్నర సంవత్సరాలుగా స్కైరూట్? ఏరోస్పేస్‌లో స్పేస్ ఏవియానిక్స్ విభాగం (సీఏడీ)లో టీం లీడర్?గా బాధ్యతలు చేపట్టారు. ఇందులో భాగంగా రాకెట్ డిజైన్ రూపొంది ంచడం, ఇంజినీరింగ్ పనుల్లో పలు కీలక బాధ్యతలను నిర్వహించారు. ఎలక్ట్రికల్ ఇంటిగ్రేషన్ ఇంజినీర్‌గా : కిరణ్, సంతోష్?ల బంధువు బొమ్మదేవి నాగరాజు కూడా బీటెక్‌లో సీఎస్ఈ పూర్తి చేశారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా స్కైరూట్‌లో చేరారు. తర్వాత ఇదే సంస్థలోనే ఎలక్ట్రికల్ ఇంటిగ్రేషన్ ఇంజినీర్‌గా విధుల్లోకి చేరారు. వీరు రాకెట్ ఎలక్ట్రిసిటీ సిస్టమ్స్ ఈక్వేషన్, కనెక్టింగ్ వంటి ముఖ్యమైన బాధ్యతలను పర్యవేక్షించారు.

## రిపోర్టులో అన్ని విషయాలూ తెలుస్తాయి'.. ఉదయ్ కృష్ణారెడ్డి హెల్త్‌పై డాక్టర్



హైదరాబాద్, జులై 20: మహిళా ట్రైనీ ఐపీఎస్‌ను లైంగికంగా వేధించారన్న ఆరోపణలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఉదయ్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ రవిశంకర్ రెడ్డి వివరించారు. (సోమవారం) ఉదయం 9:30 గంటల ప్రాంతంలో ఉదయ్ కృష్ణారెడ్డిని ఆస్పత్రికి తీసుకొచ్చారని.. ఆ సమయంలో ఆయన స్పృహలో లేనట్లు తెలిపారు. ఆస్పత్రికి తీసుకొచ్చిన వెంటనే కడుపును శు భ్రం చేశామని, అయితే కడుపులో ఏమీ కనిపించ లేదని డాక్టర్ వెల్లడించారు. కృష్ణారెడ్డి ఏమీ తీసుకోలేదనే అనుకుంటున్నామ ని. రిపోర్టులో అన్ని విషయాలు వివరంగా తెలుస్తాయని డాక్టర్ చెప్పారు. ఆయన ఏదైనా విష పదార్థం తీసుకున్నారేమో అనే అనుమానంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకొచ్చారన్నారు. బ్లడ్ సేకరించామని.. రిపోర్ట్స్ వచ్చాక ఆయన ఏం తీసుకున్నారనేది తెలుస్తుందన్నారు. వైటల్స్‌తో పాటు బీపీ పల్స్ అన్నీ స్టేబుల్‌గా ఉన్నట్లు చెప్పారు. ఉదయ్ కృష్ణారెడ్డి స్పృహలోకి రావడానికి మరో 24 గంటల సమయం పడుతుందన్నారు. కృష్ణారెడ్డి బెడ్ పక్కన ఆల్కహాల్ బాటిల్‌తో పాటు శానిటైజర్ బాటిల్ పడి ఉందని వాళ్ల సోదరుడు చెప్పారని డాక్టర్ రవిశంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఉ దయం మా అన్నయ్య అపస్మారక స్థితిలో ఉ న్నారు. వెంటనే ఆసుపత్రికి తీసుకుని వచ్చాం. ప్రస్తుతం ట్రీట్మెంట్ కొనసాగుతోంది. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందనే డాక్టర్లు చెబుతున్నారు. ఏం తీసుకున్నారన్నది తెలియాల్సి ఉంది. బ్లడ్ రిపోర్ట్స్ వచ్చాక ఆయన ఏం తీసుకున్నారో అనేదానిపై క్లారిటీ వస్తుంది.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంకులో 12 కోట్ల కుంభకోణం




శంషాబాద్:ఇటీవల కాలంలో అక్రమాలకు అడ్డుఅదుపు లేకుండా పోతోంది. ఆఫీసర్లు, వార్డు బాయ్‌లు అనే తేడా లేకుండా దొరికిన కాడికి దోచుకుంట ున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిన్న గోల్కొండ ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్‌లో 12 కోట్ల కుంభకోణం వెలుగులోకి వచ్చింది. అమాయక ప్రజల డబ్బులు దోచుకోవటంతో వారంతా ఆందోళనకు దిగారు. డిపాజిటర్ల డబ్బు ను అక్రమంగా మళ్లింపు : బ్యాంకు సీఈవో బల్లమోని యాదయ్య, క్లర్క్ సురేందర్ యాదవ్ కుమ్మక్కై డిపాజిటర్ల డబ్బును అక్రమంగా మళ్లిం చినట్లు ఆరోపణలు చేస్తున్నారు. 2008 నుంచి 2011 వరకు బ్యాంకులో 12 కోట్ల కుంభ కోణం జరిగినట్లు డిపాజిటర్లు వెల్లడించారు. విషయం బయటకు రావడంతో డిపాజిటర్లు ఆందోళనకు దిగారు. తమ డబ్బు కోసం బ్యాంకు ముందు పెద్ద సంఖ్యలో చేరి నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగంలోకి దిగి భద్రతను పెంచారు. డిపాజిటర్ల డిమాండ్ : కుంభకోణంలో బాధ్యు లైన సీఈవో బల్లమోని యాదయ్య క్లర్క్ సురేం దర్‌లపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని తమ డిపాజిట్లు తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. వారి కష్టార్జితం బ్యాంకులో వేస్తే ఇలా మోసం చేశారని బాధ్యులను అరెస్టు చేసి డబ్బులు రికవరీ చేయాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.' 'పది గ్రామాలకు ఈ బ్యాంక్ అనుకూలంగా ఉంది. ఈ గ్రామాల రైతుల ందరూ దగ్గరదగ్గరగా 20, 30 ఏండ్ల నుంచి ఇందులో పైసలు దాచుకున్నారు. దాదాపు 11 కోట్ల పైన ఈ కుంభకోణం జరిగింది. ఆ పైసలన్ని డిపాజిటర్లు మోసపోయారు. ఈ కుంభకోణాన్ని ఆఫీసర్లు గానీ రాజకీయ నాయకులు గానీ స్పందించి ఆదుకోవాలి. భవిష్యత్తులో కూడా ఇలాంటివి జరగకుండా బాధ్యత తీసుకోవాలని మనవి చేస్తున్నాం" – బాధితుడుబాధ్యులపై చర్యలు తప్పనిసరి : బ్యాంక్ చిన్న గోల్కొండ సహకార సంఘం బ్యాంక్ కుంభకోణం విషయంలో నూతన సీఈవో యాదగిరి రెడ్డి స్పందించారు. సహకార సంఘం బ్యాంకులో డిపాజిట్లకు సంబంధించిన అక్రమాలు జరిగినట్లు గుర్తించిన వెంటనే ఈ విషయంపై జిల్లా అధికారి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. కుంభకోణంపై పూర్తి నివేదిక వచ్చిన తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని యాదగిరిరెడ్డి వివరించారు. బ్యాంకు పారదర్శకత కోసం అన్ని రికార్డులను పరిశీలిస్తున్నామని డిపాజిట్ దారులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. డిపాజిట్ దారులు ఆందోళన చెందవద్దని బ్యాంక్ కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతాయని ఆయన తెలిపారు. సమాచారం ఇవ్వటం జరిగింది. దీనిపైన జిల్లా సహకార అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఏదేమైనా దర్యాప్తులో వచ్చే సమాచారం ఆధారంగానే చర్యలు తీసుకుంటాం. డిపాజిట్ దారులకు ఎలాంటి నష్టం జరగకుండా చూస్తాం.

## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి సస్పెన్షన్



హైదరాబాద్, జులై 20: లైంగిక ఆరోపణల నేపథ్యంలో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై హైదరాబాద్ నేషనల్ అకాడమీ చర్యలు తీసుకుంది. కృష్ణారెడ్డిని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకుంది. నేషనల్ పోలీస్ అకాడమీ ప్రివిలేజ్ కమిటీ నిర్ణయం మేరకు ఉదయ్ కృష్ణా రెడ్డిని ఎన్‌పీఏ నుంచి అధికారులు పంపించేశారు. ఉదయ్ కృష్ణారెడ్డి ప్రవర్తన గురించి మొదట ఎన్‌పీఏ అధికారులకు మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదు చేశారు. సీసీటీవీ కెమెరాల ఆధారాలతో పాటు అన్ని ఎవిడెన్స్ సేకరించాక ఉదయ్ కృష్ణారెడ్డిపై ఆరోపణలు నిజమేనని ప్రివిలేజ్ కమిటీ నిర్ధారించింది. దీంతో తక్షణమే ఎన్‌పీఏ నుంచి సస్పెండ్ చేస్తూ ప్రివిలేజ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సర్వీస్‌లో జాయినింగ్‌కు సంబంధించి డీవోపీటీ దే తుది నిర్ణయం అని నేషనల్ పోలీస్ అకాడమీ అధికారులు చెబుతున్నారు.

## అయోధ్య రామమందిరం విరాళాల లెక్కింపుపై ట్రస్ట్ కీలక నిర్ణయం



ఢిల్లీ, జులై 20: అయోధ్య రామమందిరానికి భక్తుల నుంచి అందుతున్న విరాళాల లెక్కింపు ప్రక్రియను మరింత పారదర్శకంగా, వేగవం తంగా నిర్వహించేందుకు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఆలయ విరాళాల (కానుకల) లెక్కింపు బాధ్యతలను దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పర్యవేక్షించనుంది. భక్తుల రద్దీ విపరీతంగా పెరగడం, అందుకు అనుగుణంగా కానుకల రూపంలో వస్తున్న నగదు, బంగారు, వెండి కానుకలను ఎప్పటికప్పుడు లెక్కించడం ట్రస్ట్ సిబ్బందికి పెద్ద సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే ఈ కీలక మార్పులు చేపట్టారు. కొత్త లెక్కింపు విధానం – ముఖ్యాంశాలు: పర్యవేక్షణ: విరాళాల లెక్కింపు మొత్తం నిపుణులైన ఎస్‌బీఐ బ్యాంక్ సిబ్బంది సమక్షంలో, పూర్తి భద్రత నడుమ జరుగుతుం ది. పెరిగిపోతున్న కానుకల నిల్వల ను దృష్టిలో ఉంచుకుని, రోజుకు 12 గంటల పాటు లెక్కింపు ప్రక్రియను కొనసాగిం చనున్నా రు. ఈ 12 గంటల లెక్కింపు నిరంతరాయంగా సాగేందుకు వీలుగా సిబ్బందిని రెండు షిఫ్టులుగా విభజించారు. బాలరాముడి దర్శనం కోసం దేశ విదేశాల నుంచి ప్రతిరోజూ లక్షలాది మంది భక్తులు అయోధ్యకు పోటెత్తుతున్నారు. కానుకల పెట్టెలు (హుండీలు) అతి తక్కువ సమయంలోనే నిండిపోతుండటంతో, సాంప్రదాయ పద్ధతిలో లెక్కింపు ఆలస్యమవుతోంది. ట్రస్ట్ వర్గాల సమాచారం ప్రకారం ఈ కొత్త వ్యవస్థ ద్వారా లెక్కింపు ప్రక్రియలో ఎవర్గాల సమాచారం ప్రకారం ఈ కొత్త వ్యవస్థ లాంటి ం తావులేకుండా, అత్యంత వేగంగా, పారదర్శకంగా నగదును బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడానికి వీలవుతుంది. డిజిటల్ లెక్కింపు యంత్రాలను పెద్ద ఎత్తున వినియోగించనున్నారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985.
PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com